

# శభాష్ ప్రియ..

మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన నవ జీవన ప్రియ

3


కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

బుధవారం 10, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# సిట్టింగ్ సెట్టయ్యేనా?

## ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా 'నామ'.. బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం..

- కాంగ్రెస్‌కు ఉద్దండుల్లాంటి ముగ్గురు మంత్రులు
- ఎంపీ నామకు ఈ దఫా అసలైన 'పరీక్ష..'
- వామపక్షాలు, టీడీపీ ఓట్లు చాలా కీలకం
- ఖమ్మం పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ తిరుగులేని విజయాలు
- హస్తం హవా ముందు బీఆర్ఎస్ నిలిచేనా..?



వనం నాగయ్య, కెరటం న్యూస్

**కొత్త నెత్తుటి అలజడితో మాంచి వేగంతో** ఉన్న కాంగ్రెస్‌ను ఈ సారి ఖమ్మం లోక్‌సభలో బీఆర్ఎస్ అభ్యర్థి తట్టుకుంటారా అనే చర్చ జరుగుతోంది. అతి త్వరలోనే పార్లమెంటుకు ఎన్నికలు జరగనున్న నేప థ్యంలో హస్తం హవాముందు కారు తట్టుకుంటుందా..? అనే ప్రశ్న ఉదయిస్తోంది. బీఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా ఈసారి ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో వామపక్షాలు, టీడీపీ ఓట్లు కూడా చాలా కీలకం కానున్నాయి. 2009, 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ స్థానానికి తిరుగులేని విజయాలను నమోదు చేసిన రెండు దఫాలు కూడా లోక్‌సభ పక్షనేతగా పనిచేసిన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు 2024 పార్లమెంటు ఎన్నికల్లో అసలైన పరీక్షను ఎదుర్కోబోతున్నారన్న చర్చ జరుగుతోంది.

2

### ప్రయాణికుల సేవలో

# పునరంకితమవుదాం

- ఆహ్లాదం ఆనందం నింపిన భద్రాచలం డిపో ఉద్యోగుల వనభోజనాలు
- ఉద్యోగుల మానసిక ప్రశాంతత కోసమే వనభోజనాల కార్యక్రమం
- భద్రాచలం డిపో విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం
- సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేద్దాం
- మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకాన్ని జయప్రదం చేద్దాం
- భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ డీఎం రామారావు

భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల్లో మానసిక ప్రశాంతత నెలకొల్పేందుకు, విధుల నిర్వహణలో మరింత ఉత్సాహం గా సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రయాణికుల సేవలో పునరంకిత మయ్యేందుకు గాను ఆర్టీసీ ఉద్యోగులందరినీ ఒక్కచోట చేర్చి నిర్వహిస్తున్న వనభోజనాలు కార్యక్రమం భద్రాచలం మిగతా 3లో..



### ఘనంగా మాజీ ఎమ్మెల్యే కందాళ

# జన్మదిన వేడుకలు




3వ పేజీలో..

# సిట్టింగ్ సెట్టయ్యేనా?

## ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా 'నామ'.. బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం..

- కాంగ్రెస్‌కు ఉద్దండుల్లాంటి ముగ్గురు మంత్రులు
- ఎంపీ నామకు ఈ దఫా అసలైన 'పరీక్ష..'
- వామపక్షాలు, టీడీపీ ఓట్లు చాలా కీలకం
- ఖమ్మం పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ తిరుగులేని విజయాలు
- హస్తం హవా ముందు బీఆర్ఎస్ నిలిచేనా..?





కూనంనేని సాంబశివరావు

వనం నాగయ్య, కెరటం న్యూస్

కొత్త నెత్తుటి అలజడితో మాంచి వేగంతో ఉన్న కాంగ్రెస్‌ను ఈ సారి ఖమ్మం లోక్‌సభలో బీఆర్ఎస్ అభ్యర్ధి తట్టుకుంటారా అనే చర్చ జరుగుతోంది. అతి త్వరలోనే పార్లమెంటుకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో హస్తం హవాముందు కారు పార్టీ తట్టు కుంటుందా..? అనే ప్రశ్న ఉదయిస్తోంది. బీఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా ఈ సారి ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో వామపక్షాలు, టీడీపీ ఓట్లు కూడా చాలా కీలకం కానున్నాయి. 2009, 2019 పార్ల మెంటు ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ స్థానానికి తిరుగులేని విజయాలను నమోదు చేసిన రెండు దఫాలు కూడా లోక్‌సభ పక్షనేతగా పనిచేసిన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు 2024 పార్లమెంటు ఎన్నికల్లో అసలైన పరీక్షను ఎదుర్కోబోతున్నారన్న చర్చ జరుగుతోంది. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన పార్లంటరీ స్థాయి సమీక్ష సమావేశంలో రాబోవు పార్లమెటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్ధిగా ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ, లోక్‌సభలో ఫ్లోర్ లీడర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న నామ నాగేశ్వరరావు పేరును దాదాపుగా ఖరారు చేశారని తెలుస్తోంది. కాగా గడిచిన ఎన్నికలకు ప్రస్తుతం జరుగబోతున్న పార్లమెంటు ఎన్నికలకు చాలా తేడా ఉండబోతున్నట్టు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. బీఆర్ఎస్‌లో క్రియా శీలక నాయకులుగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్రంలోనే సీనియర్ మంత్రిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రమైన నిర్లక్ష్యా నికి గురిచేయడంతో వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరడంతో రాష్ట్రంలో కారు పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంది. వారిద్దరూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధులను చిత్తుగా ఓడించడంలో ప్రధాన పాత్ర పోషించారు. పదింట తొమ్మిది స్థానాల్లో కాంగ్రెస్ తన అభ్యర్ధులను గెలిపించుకుంది. ఈ సునామీలో ఖమ్మం మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్ సైతం కాంగ్రెస్ అభ్యర్ధి తుమ్మల నాగేశ్వరరావు చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయారు. ఖమ్మంతో పాటు పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్ధులు కాంగ్రెస్ అభ్యర్ధులకు కనీసం పోటీకూడా ఇవ్వలేక పోయారు. ఈ నేపథ్యంలో అతి త్వరలోనే జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీగా ఉన్న నామ నాగేశ్వరరావును బరిలో దింపనున్నట్టు తెలుస్తున్న క్రమంలో హస్తం పార్టీ హవాముందు ఎంపీ నామ తట్టుకుంటారా..? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### కాంగ్రెస్‌లో కొత్త నెత్తుటి అలజడి..ఉద్దండుల్లాంటి ముగ్గురు మంత్రులు

ప్రస్తుతం ఖమ్మం పార్లమెటు పరిధి లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిస్థితులను గుర్తుచేసుకుంటే ఏడింట కూడా బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి చెంది ఉన్నారు. అదికూడా భారీ తేడాతో కొందరు ఓడిపోయారు.

అసెంబ్లీ ఎన్నికల వేడి తగ్గకముందే పార్లమెంటు ఎన్నికలు వస్తుండటంతో నిజంగా ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న నామకు నిజమైన పరీక్షేనని చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ తరపున ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి కనిపిస్తుండగా, కాంగ్రెస్ తరపున డిప్యూటీ సీఎం హెూదాలో ఉన్న భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో పాటు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కొత్తగూడెం నుండి కాంగ్రెస్ బలపరిచిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారు. ప్రస్తుత బలాబలాను పరిశీలిస్తే కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచే వ్యక్తికి, బీఆర్ఎస్ అభ్యర్థికి హెూరా హెూరీ పోరు ఉంటుందా..? వార్ వన్‌సైడేనా..? అనే చర్చ జోరుగా సాగుతోంది. గెలుపు మాదేనని ఎవరికి వారే చెప్పుకుంటున్నా.. ఖమ్మం లోక్‌సభ బరిలో గెలిచే వారికి వామపక్షాల ఓట్లు కూడా చాలా కీలకం కానున్నాయి. దాదాపు ఏడు నియోజకవర్గాల్లోనూ ఓట్ బ్యాంకు కలిగి ఉన్న వామపక్షాలు పార్లమెంటు బరిలో ఉంటాయో లేక పొత్తులు పెట్టుకుంటారో చూడాలి. ప్రస్తుతం ఉన్నట్టుగానే టీడీపీ కాంగ్రెస్‌తోనే పయనిస్తే బీఆర్ఎస్‌కు పెను సవాల్‌గా మారనుంది.

### ఇటీవల ఖమ్మం లోక్‌సభ పరిధిలో అసెంబ్లీల వారీగా పోలైన ఓట్ల వివరాలు..

| అసెంబ్లీ స్థానం | కాంగ్రెస్ అభ్యర్థి | పోలైన ఓట్లు | బీఆర్ఎస్ అభ్యర్థి | పోలైన ఓట్లు | కాంగ్రెస్ మెజారిటీ |
|---|---|---|---|---|---|
| ఖమ్మం | తుమ్మల నాగేశ్వరరావు | 1,30,016 | పువ్వాడ అజయ్ | 86,635 | 43,381 |
| మధిర | భట్టివిక్రమార్క మల్లు | 1,08,970 | లింగాల కమల్‌రాజు | 73,518 | 35,452 |
| పాలేరు | పొంగులేటిశ్రీనివాసరెడ్డి | 1,27,820 | కందాళ ఉపెందర్‌రెడ్డి | 71,170 | 56,650 |
| వైరా | రాందాస్ నాయక్ | 93,913 | బానోత్ మదన్‌లాల్ | 60,868 | 33,045 |
| సత్తుపల్లి | మట్టా రాగమయి | 1,11,245 | సండ్ర వెంకటవీరయ్య | 91,805 | 19,440 |
| కొత్తగూడెం | కే. సాంబశివరావు | 80,336 | వనమా వెంకటేశ్వరరావు | 37,555 | 42,781 |
| అశ్వారావుపేట | జారే ఆదినారాయణ | 74,993 | మెచ్చా నాగేశ్వరరావు | 46,088 | 28,905 |

# ప్రయాణికుల సేవలో పునరంకితమవుదాం







(మొదటి పేజీ తరువాయి..)

డిపోలో అత్యంత ఆనందం,ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. మంగళవారం డిపో గ్యారేజ్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో డిపో మేనేజర్ వి.రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భద్రాచలం డిపో ప్రారంభం నాటి నుండి అంకితభావంతో తమ విధులను నిర్వర్తించి భద్రాచలం డిపో అభివృద్ధిలో భాగస్వాములై రిటైరైన పలువురు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులను ఈ సందర్భంగా డిపో మేనేజర్ వి.రామారావు ఆధ్వర్యంలో పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగులు ఆర్టీసీలో తాము పని చేసిన కాలం నాటి పని పరిస్థితులను, ఆర్టీసీ ఉద్యోగంతో తమ పిల్లల్ని చదివించుకోవడం ద్వారా తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకున్న విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామారావు ప్రసంగిస్తూ విధి నిర్వహణలో అందరూ సంతోషంగా విధులు నిర్వర్తించాలని, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం ద్వారా ఆర్థికంగా సంస్థకు ప్రయోజనంగా ఉందని ఉద్యోగులు ఓర్పుగా, నేర్పుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కూడా త్వరలోనే వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఆర్టీసీలో ఉత్తమ పనితీరు కనపరిచి రిటైర్ అయిన ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని సంస్థ అభివృద్ధి కోసం అందరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు గ్యారేజ్, ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బంది హాజరై సంతోషాల నడుమ వనభోజనాలు చేశారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) వి.గౌతమి ఆధ్వర్యంలో క్విజ్, అంత్యాక్షరి, మూగ ప్రదర్శ, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్,స్కిప్పింగ్ తదితర ఆటలు, పాటలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విజేత లందరికీ డిపో మేనేజరు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ వాకా వెంకటేశ్వర్లు,రిటైర్డ్ ఉద్యోగులు ఎంవిఎస్ఎస్ నారాయణ, బి.వి.ఎన్.రావు సీనియర్ అసిస్టెంట్(పర్సనల్) నరసింహ, ఆఫీస్ సిబ్బంది జ్యోతి, సుబ్బలక్ష్మి సూపరింటెండెంట్(అకౌంట్స్) బి.ఎన్.రావు,డి.ఎన్.రావు సూపర్వైజర్లు రమణ, టి.నర్సింహులు, హరికృష్ణ, గుండు మాధవరావు, డ్రైవింగ్ ఇన్స్ ట్రక్టర్ ఎస్.వి.రామయ్య, ఎస్.కె.ఎ.నభి, ఉద్యోగులు కే.కే. ప్రసాద్, ప్రతాప్, బాలకృష్ణ, డిఎన్ రావు, రమాదేవి, సోడె లక్ష్మి, రమణమ్మ, మాలుంబీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ సన్నాహక సమావేశం అనంతరం ఉపేందర్ రెడ్డి చేత లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉపేందర్ రెడ్డికి హ్యాపీ బర్త్ డే చెప్పారు.



## శభాష్ ప్రియ..

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ దంపతుల కూతురు నవ జీవన ప్రియ (దొంతు ప్రియాంక) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. మంగళవారం నవ జీవన ప్రియ మరణాంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పిన సామాజిక బాధ్యత, అభ్యుదయ భావాలు, ఆదర్శాల స్ఫూర్తితో జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. 27 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఉన్నతంగా ఆలోచించి శరీరాన్ని దానం చేసిన ప్రియను మమత మెడికల్ కాలేజీ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చెయ్యాలి



- సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్

**ఖమ్మం, జనవరి 9, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య, స్టాఫ్ నర్సు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ కోరారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు ఏపీ, చత్తీస్‌గడ్ రాష్ట్రాల్లోని సరిహద్దు ఐదారు జిల్లాల నుండి ప్రజలు, రోగులు, వైద్యం కోసం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వస్తారు. 550 పడకల సామర్థ్యంతో నడుస్తున్న ఈ ఆసుపత్రి అన్ని వైద్య విభాగాల్లో కలిసి కనీసం కలిపి 150 మంది వరకు శాశ్వత వైద్యులు ఉండాలి. మొత్తంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 433 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 67 మంది మాత్రమే ఉన్నారని, ఇంకా 366పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులతో నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం మెడికల్ కళాశాలకు అనుసంధానంగా ఉన్న జిల్లా జనరల్ ఆస్పత్రిని స్వయం ప్రతిపత్తితో నిర్వహిస్తున్నప్పటికీ, పర్యవేక్షణ అధికారులు నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆయన తెలిపారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు పని చేసిన ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు పెండిరగ్‌లో వున్నాయని అన్నారు. ఆపరేషన్లు, ఇతరత్రా సర్జరీలు ఆరోగ్యశ్రీ ద్వారా నిర్వహిస్తున్నప్పటికీ, సంబందిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరగడం వలన, వైద్యులు ఆపరేషన్లను నిలిపేశారన్నారు. ఉస్మానియా తర్వాత అంతటి స్థాయిలో 7 కోట్లతో ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ లోనూ అరకొరగా ఆపరేషన్లు జరుగుతున్నాయి. ఇక్కడ సర్జరీలకు, స్టెంట్లు, ఇంజక్షన్లు ప్రైవేటుగానే కొనుగోలు చేస్తుండగా, ఆ బిల్లులు కూడా రాకపోతుండటం పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. దీంతో రోగులు రోజుల తరబడి వార్డుల్లో ఉండాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్ర మ్, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, యస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, మీరా, బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ ఫార్ములా రేస్‌తో రాష్ట్రానికి వచ్చే లాభమేమీ లేదు: డిప్యూటీ సీఎం

కెరటం న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి

ఫార్ములా ఈ రేస్‌తో రాష్ట్రానికి ఎలాంటి లాభం లేదని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఈ విషయంలో ఎలాంటి నిబంధనలు పాటించలేదని.. ఓ కంపెనీకి లబ్ధి చేకూర్చడానికే ఫార్ములా ఈ రేస్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ ఫార్ములా రేసుతో రాష్ట్రానికి వచ్చే లాభం ఏమీ లేదన్నారు. ఈ వ్యవహారంలో బిజినెస్ రూల్స్ నిబంధనలు పాటించలేదని అన్నారు. ఫార్ములా ఈ-రేస్ టికెట్లు అమ్ముకుని ఓ కంపెనీ లబ్ధి పొందిందన్నారు. ఈ ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి ఇప్పటివరకు రూ.55 కోట్లు చెల్లించారని, మిగతా రూ.55 కోట్లు చెల్లించాలని ప్రభుత్వానికి నోటీసులు వచ్చాయని తెలిపారు. అంతకుముందు ఈ రేసింగ్ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్ అర్వింద్ కుమార్‌కు మెమో జారీ చేసింది. రోడ్డుపై ప్రజాపాలన దరఖాస్తులు: స్పందించిన డిప్యూటీ సీఎం అభయహస్తం దరఖాస్తులు బాలానగర్ ఫ్లైఓవర్‌పై కనిపించడంపై డిప్యూటీ సీఎం భట్టి స్పందించారు. ఇవన్నీ చిన్న చిన్న సమ స్యలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు ఎక్కడికి పోవని తెలిపారు. దీనిపై అనవసర ప్రచారం చేయొద్దని సూచించా రు.మరోవైపు దరఖాస్తులు రోడ్డుపై కనిపించడంపై జీహెచ్ ఎంసీ కమిషనర్ సీరియస్ అయ్యారు. హయత్ నగర్‌తోపాటు కుత్బుల్లాపూర్‌లో డేటా ఎంట్రీ టీమ్ లీడర్స్ నిర్లక్ష్యంగా వ్యవహరించా రంటూ వారిని సస్పెండ్ చేశారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మంజిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళ వారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ అభినందన వేడుకలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మల్లెమడుగు, ఎదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయం త్రం ఆరుగంటల వరకు కూసుమంచిలోని పాలేరు నియోజ కవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందు బాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.






# ఐక్యంగా పని చేద్దాం..

- పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుందాం..
- తెలంగాణ సమగ్రాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం..
- ప్రజా తీర్పును గౌరవిద్దాం...ఎంపీ ఎన్నికలలో సత్తా చాటుదాం
- ఖమ్మం పార్లమెంటు స్థాయి సమీక్షా సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

హైదరాబాద్, జనవరి 09

గడచిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం.. గత పదేండ్లలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేసిందనీ, అందుకు కేసీఆర్ నాయకత్వమే కారణమని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాదు తెలంగాణ భవన్ లో జరిగిన ఖమ్మం పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముఖ్య నాయకత్వం వేదిక మీద ఉన్న పెద్దలు అందరం పార్లమెంటరీ స్థాయి పార్టీ సమీక్ష చేసుకోవడం జరిగిందన్నారు.




అందులో భాగంగా గత పదేండ్ల నుండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఎప్పుడూ లేని విధంగా భారత దేశంలో నే తెలంగాణ పటాన్ని, సంక్షేమాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకుపోయిన మా నాయకుడు కెసిఆర్ మాత్రమేనని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎంపీ నామ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వా త మా నాయకుడు కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం తో పాటుగా ఖమ్మం జిల్లాలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఒక తెలంగాణ రైతు బిడ్డగా తెలంగాణ కష్టాలు కళ్లారా చూసినటు వాడిని, గతంలో సాగు నీరు, తాగు నీరు లేక పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందక, విద్యుత్ సరిగా లేక, ఎరువులు అందక ఇలా ఎన్నో రకాల సమస్యలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు చూసినట్లు నామ తెలిపారు. కానీ గత పది సం లో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కెసిఆర్ అభివృద్ధి చేసారన్నారు.

**సమిష్టిగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాదిద్దాం..**

అతి త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయిని, పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చే అవకాశం వున్నదని అందుకే పార్లమెంట్ ఎన్నికల వరకు అప్లికేషన్స్ అనే మాట చెబుతూ కాలం వెళ్లదీస్తూ తీరా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది అన్ని అడ్డు చెప్పి తప్పించుకునేలా కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని ఎంపీ నామ ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించడమే కాకుండా స్థానిక సంస్థ అన్ని ఎన్నికల్లో పెద్ద ఎత్తున్న బిఆర్ఎస్ పార్టీని గెలిపించారని, అదే విధంగా రాబోయే సమయంలో బిఆర్ఎస్ పార్టీ ని ఆశీర్వదించాలని నామ పిలుపునిచ్చారు. విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, బానోత్ మదన్ లాల్, కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ ఛైర్మన్ నాగభూషణం ,ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మాజీ ఛైర్మన్లు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య అందించటమే లక్ష్యం

**- మధిర మండల నోడల్ అధికారి మువ్వా వెంకటేశ్వర్లు**

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మాటూరు కాంప్లెక్స్ సమావేశం ప్రాథమికోన్నత పాఠశాల ఆత్కూర్ వేదికగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగళవారం చెరుపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మధిర మండల నోడల్ అధికారి శ్రీ మువ్వా వెంకటేశ్వర్లు హాజరై, తొలిమెట్టు అమలు పై సందేశం ఇస్తూ, పిల్లలందరూ చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయగల్గడమే "తొలిమెట్టు" ప్రధానలక్ష్యం అని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాదిరి పాఠ్య బోధన శ్రీమతి డి కవిత (పిఎస్ మాటూరు) జి కేశవులు (పిఎస్ మర్లపాడు) చేశారు. ఈ సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ రిసోర్స్ పర్సన్ యం డి జమీర్, అసిస్టెంట్ సెక్రటరీ సంగు కృష్ణాంజనేయులు, ఆతిథ్యం ఇచ్చిన యు పి ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్యామ్ ప్రసాద్, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సిపిఎం సానుభూతిపరుడు రానేరు బిక్షం మృతి

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మండలంలోని గుదిమళ్ల గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరుడు రానేరు బిక్షం అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు.బిక్షం మృతదేహాన్ని మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ సందర్శించి బిక్షం మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిక్షం కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు.మృతునికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు న్నారు.బిక్షం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిం చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి సండ్ర ప్రసాద్, మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య,గుదిమళ్ళ శాఖ కార్యదర్శి జింక బాలరాజు, గ్రామ నాయకులు శానం వీరబాబు,సాల్వే ముత్తయ్య ,తుమ్మల రాములు,షేక్ సలీం తదితరులు ఉన్నారు.



## లక్ష్మీ నగరం ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు స్వెటర్లు, నైట్ డ్రెస్సులు అందజేసిన సర్పంచ్ సరియం రాజమ్మ

**కెరటం న్యూస్ జనవరి 9 దుమ్ముగూడెం:**

మండల పరిధి కే రేగుపల్లి 1( లక్ష్మీనగరం ) ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ హై స్కూల్ విద్యార్థినిలకు భద్రాచలం ఐటిడిఏ పిఓ గారి ద్వారా ఉచితంగా సరఫరా చేసిన స్వెటర్లను నైట్ డ్రస్సులను లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం రాజమ్మ విద్యార్థులకు తన చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఆమె 10 వ తరగతి విద్యార్థి నిలను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వందకి 100% ఉత్తీర్ణత సాధించి పై తరగతులకు ఉన్నత స్థాయి చదువులు చదివేందుకు మంచి బాటలు వేసుకోవడంతోపాటు చదువు చెప్పిన ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశా ల ప్రధానోపాధ్యాయురాలు దనసరి నాగమణి వార్డెన్ పి జానకమ్మ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియ పర్యవేక్షణ పకడ్బందీగా చేపట్టాలి

**కలెక్టర్ వి.పి. గౌతమ్**

**కెరటం న్యూస్, ఖమ్మం-జనవరి 9:**

ప్రత్యేక అధికారులు ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియ పర్యవేక్షణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులతో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల డాటా నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దరఖాస్తుల డాటా నమోదును అధికారులు సూపర్ చెక్ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు 100 శాతం, టీమ్ లీడర్లు 5 శాతం, మండల ప్రత్యేక అధికారులు 1 శాతం దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. ఆధార్, రేషన్ కార్డుల నెంబర్లు సరిచూడాలన్నారు. సూపర్ చెక్ చేసిన వాటిలో గుర్తించిన పొరపాట్లకు నివేదిక సమర్పించాలన్నారు. ఎక్కువ పొరపాట్లు చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్ల మార్చాలన్నారు. డాటా ఎంట్రీ ప్రక్రియ నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. దరఖాస్తుల భద్రతపై పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.o

## వాహనాలకు రేడియం స్టిక్కర్లు అంటించుకోవాలి

**- సిఐ దోమల రమేష్**

**కెరటం న్యూస్ జనవరి 9 దుమ్ముగూడెం:**

ఇటీవల కాలంలో ట్రాక్టర్ ట్రక్కులను ఇతర వాహనాలు ఢీకొని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ట్రాక్టర్లు మరియు ఇతర వాహనదారులు మా వాహనాలకు ఇండికేటర్లు వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు అంటించుకోవాలని . దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ దోమల రమేష్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు . ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్ ట్రక్కులను రోడ్డుకి పక్కన నిలుపరాదని పోలీసు వారి సూచనలను పాటించని యెడల చట్ట ప్రకారం కేసుల నమోదు చేస్తామని తెలిపారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజా ఎలక్టోరోల్ సిద్ధం చేయాలి





■ **జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**కెరటం న్యూస్, ఖమ్మం-జనవరి 9:**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజా ఎలక్టోరోల్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎలక్టోరోల్ అధికారులు, జిల్లా అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఎన్నికల సన్నద్ధ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్సీ డా. పల్లా రాజేశ్వర రెడ్డి రాజీనామాతో ఖాళీ ఏర్పడ్డ వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక చేపట్టాల్సి ఉందన్నారు. ఎన్నిక నిర్వహణకు తాజా ఎలక్టోరోల్ రూపకల్పనకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేశారన్నారు. ఇట్టి షెడ్యూల్ మేరకు 30 డిసెంబర్, 2023 న పబ్లిక్ నోటీస్ జారీకాగా, 6 ఫిబ్రవరి, 2024 వరకు ఫారం-18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 24 ఫిబ్రవరి, 2024న డ్రాఫ్ట్ ఎలక్టోరోల్ ప్రచురణ, 24 ఫిబ్రవరి, 2024 నుండి 14 మార్చి, 2024 వరకు అభ్యంతరాల స్వీకరణ, 29 మార్చి, 2024 వరకు అభ్యంతరాల పరిష్కారం, 4 ఏప్రిల్, 2024న తుది ఎలక్టోరోల్ ప్రచురణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అర్హత తేదీ 1 నవంబర్, 2023కు కనీసం 3 సంవత్సరాలకు ముందు గ్రాడ్యుయేషన్, తత్సమాన అర్హత పూర్తి చేసియుం డాలన్నారు. ప్రస్తుతం గ్రాడ్యుయేట్‌గా నమోదు అయిన వారు, క్రొత్తగా నమోదు అయే వారు అందరూ ఇప్పుడు తాజాగా నమోదు కావాలన్నారు. దరఖాస్తు ఫారం-18 ద్వారా మాన్యువల్ గాను, www.ceotelangana.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్ లో గాని నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. నమోదుకు దరఖాస్తుతో పాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధృవీకరణ ప్రతి గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలని, ఫోటోగ్రాఫ్, అసెంబ్లీ నియోజకవర్గ ఎపిక్ కార్డ్ ప్రతి జతచేయాలన్నారు. ఎలక్టోరోల్ లో నమోదు కొరకు కళాశాలలు, బార్ అసోసియేషన్, కోర్టులో, ఐఎంఏ, సిఏ, ఇంజనీర్లు, బ్యాంకర్లు తదితర వృత్తిపరమైన సమూహాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతిఒక్కరు ఎలక్టోరోల్‌లో నమోదయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో మంత్రి తుమ్మలతో రైతు ప్రతినిధుల సమావేశం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రైతు బంధు అమలు, ధరణి పోర్టల్ సమస్యలు, రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్, రుణమాఫీ, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, కల్తీ విత్తనాలు, ఎరువులను ఏ విధంగా అరికట్టాలి, సేంద్రియ ఎరువులు, బహుళ అంతస్తుల వ్యవసాయ పద్ధతులు, డ్రిప్, చిరు ధాన్యాల సాగు తో పాటు ప్రాసెసింగ్, మామిడి తదితర పండ్ల ప్రాసెసింగ్, మద్దతుధరలు, ఆయిల్ పామ్ సాగు-ప్రాసెసింగ్, శీతల గిడ్డంగులు ఏర్పాటు, తదితర అంశాల గురించి వివిధ కోణాలలో మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో రైతు ప్రతినిధులు చర్చించారు. జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, ఖమ్మం జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, తెలంగాణ కిసాన్ సెల్ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, భూముల సమస్యలపై న్యాయ సలహాదారు ప్రొఫెసర్ సునీల్, చేతన సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ డి. నరసింహ రెడ్డి, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై. వెంకటేశ్వర రావు, వ్యవసాయ శాస్త్రవేత్త ఆల్లస్ జానయ్య ఈ సమావేశంలో పాల్గొని ఈ అంశాలపై చర్చించారు. భూసార పరీక్షలు ఆధారంగా పంటల సాగు మీద దృష్టి సారించడం ద్వారా రసాయన ఎరువులు వాడకం గణనీయంగా తగ్గే అవకాశముంది.పర్యవసానం గా భూసార పరిరక్షణ కు అవసరం అయిన రీతిలో నేల భౌతిక ,రసాయన గుణాలు మెరుగు పడుతుం ది అని రైతులు వారి అనుభవాలను మంత్రికి వివరించారు. మల్టీ లేయర్ క్రాపింగ్ ద్వారా ఒక స్థిరమైన ఆదాయం సంవత్సరం పొడవునా లభించే అవకాశం ఉందని, ఆ పద్ధతులను ప్రవేశ పెట్టాలని మంత్రి గారిని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రాలు భూసార పరీక్షలు, బహుళ అంతస్తుల వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన తో పాటు ఆచరించటం లో భాగస్వామ్యం అందుకునేలా చేయటం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని మంత్రి గారికి తెలియచేశారు.

## పెండింగ్‌లో ఉన్న పట్టాలను వెంటనే రైతులకు ఇప్పించాలి

**కెరటం న్యూస్, జనవరి 9దుమ్ముగూడెం:**

మండల వ్యాప్తంగా కొంతమంది ఆదివాసి రైతుల భూములకు పట్టా పాసు పుస్తకములు రాక సంవత్సరాలు తరబడి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ప్రభుత్వం అధికారులు వెంటనే రైతులకు పెండింగ్ లోఉన్న పాస్ పుస్తకాలు ఇప్పించాలని వారసత్వంగా వస్తున్న ఆదివాసీల భూములను వారసులకు వారసత్వ పట్టాలు మంజూరు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దుమ్ము గూడెం మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన ఆదివాసి రైతులకు పట్టా పాసుపుస్తకములు చేయించి ఇప్పించాలని ఆదివాసి రైతుల భూముల విషయంలో ఒక ఆదివాసి రైతు భూమి ఇంకో రైతు సర్వే నెంబర్ గల భూములలో రైతు భూమి కలిసి పట్టా పాస్ పుస్తకాలు అయ్యి ఇబ్బంది పడుతున్న సందర్భాలు ఉన్నాయని వాటిని సరిచేసి దిశగా చేపట్టాలని ఏజెన్సీ ప్రాంతమైన ఈ ప్రాంతంలో ట్రైబ్ టు ట్రైబ్ మధ్య భూములు క్రయవిక్రయాలు జరిగిన భూములకి పట్టాలు రాక ఇబ్బంది పడుతున్నారని వారికి పట్టా పాస్ పుస్తకాలు మార్పిడి చేయించి ఇప్పించే మార్గం చూడాలి అన్నారు ప్రకాశం స్వీకరించిన తహసిల్దార్ మాట్లాడుతూ అర్హులైన రైతుల భూములకు పట్టా పాస్ పుస్తకాలు మజూరి చేస్తామని సాగు భూములకు సొంత భూములకు పెండింగ్లో ఉన్న భూములకు వారసత్వ భూములకు పట్టా పాస్ పుస్తకములు రాని ఆదివాసి రైతులకు పట్టా పాస్ పుస్తకములు ఇప్పించే మార్గం చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర కొత్తపల్లి సర్పంచ్ గుండు వెంకటేష్ ఉపసర్పంచ్ రామచంద్రయ్య ఆదివాసి నాయకులు కోరం బొర్రయ్య సోడి సాయి సోడి రామారావు కొత్తపల్లి బాధిత రైతులు మండల వివిధ గ్రామాల ఆదివాసి రైతులు పాల్గొన్నారు.

